TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-123 | పేజీలు:-4 | మంగళవారం 14 - 04 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADILABAD | HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

# చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి కుట్రలు

## కాంగ్రెస్ పాలనపై మరోసారి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

- చంద్రబాబు నాయుడు డైరెక్షన్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- అంతే కాకుండా కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ కు చిత్తశుద్ధిలేదని మండిపడ్డారు.
- ఫ్లిప్‌కార్ట్‌లో మోటో +35 5+పై భారీ ఆఫర్స్.. రూ.4 వేల లోపే కొనే ఛాన్స్!





చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి కుట్రలు.. కాంగ్రెస్ పాలనపై మరోసారి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జీవన్ రెడ్డి అంశం పెను సంచలనంగా మారారు. ఇటీవల ఫామ్ హౌస్ కు వెళ్లి మాజీ సీఎం కేటీఆర్ తో భేటీతో అయ్యారు.

## తెలంగాణలో నేడు ఇంటర్ రిజల్ట్స్.. ఏపీలో ఎప్పుడంటే?



ఏపీలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ నెల 18 లేదా 19వ తేదీల్లో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి సన్నాహాలు చేస్తోంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో నేడు ఫలితాలు విడుదలవుతుండటంతో ఏపీలోనూ దీనిపై చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం (వాల్యుయేషన్) ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన డేటా ప్రాసెసింగ్ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల 16 నాటికి - మిగతా 2 లో

## ఏప్రిల్ 22 వరకు భగభగే.. తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక




తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోందని, రానున్న పది రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏప్రిల్ 22వ తేదీ వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ముఖ్యంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు చేరవచ్చని అంచనా వేసింది. గత వారం రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతకు తోడు వేడి, ఉక్కపోత అధికంగా ఉండటంతో జనం ఉక్కిరిబిక్కిరి - మిగతా 2 లో

## అమరావతిపై జగన్ హెచ్చరికలు

### 'మావిగన్' వెనుక ఉద్దేశం అదే: ఏబీవీ



- ఇన్వెస్టర్లను భయపెట్టేందుకే 'మావిగన్' నినాదం అన్న ఏబీ వెంకటేశ్వరరావు
- అమరావతి చట్టబద్ధతను జగన్ జీర్ణించుకోలేకున్నారని వ్యాఖ్య
- రూ.2 లక్షల కోట్ల ఖర్చుపై జగన్ వివరణ ఇవ్వాలని డిమాండ్

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి 'మావిగన్' - మిగతా 2 లో

## 'వర్క్ ఫ్రం హోం పాలిటిక్స్' టీవీకే చీఫ్ విజయ్ పై డీఎంకే వ్యంగ్యాస్త్రాలు




- ఎన్నికల ప్రచార సభలను రద్దు చేసుకున్న విజయ్
- అధినేత నిర్ణయంతో తమిళగ వెట్రి కళగం శ్రేణుల్లో కొంత గందరగోళం
- డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రచారం కొనసాగిస్తామని పార్టీ ప్రకటన

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న తరుణంలో, నటుడు, తమిళగ వెట్రి కజగం(టీవీకే) అధినేత విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముందుగా ఖరారైన పలు - మిగతా 2 లో

## ఆశా భోంస్లే అస్తమయం

## సీఎం చంద్రబాబు స్పందన



- ప్రముఖ గాయని ఆశా భోంస్లే 92 ఏళ్ల వయసులో కన్నుమూత
- ఆమె మృతిపై సౌత్ సెలెబ్రిటీల తీవ్ర సంతాపం
- ఆమె గాత్రం తరతరాలు నిలిచిపోతుందని సినీ ప్రముఖుల నివాళి

ప్రముఖ గాయని, సంగీత ప్రపంచంలో తనకంటూ - మిగతా 2 లో

# ఏపీలో సంవత్సరం ముందే ఎన్నికలు?!

- వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం!
- దేశంలో ఎప్పటి నుంచో పరిశీలనలో ఉన్న రెండు అంశాలను అమలు చేసే దిశగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కారు సిద్ధమైంది.
- అందులో ఒకటి జమిలి ఎన్నికలైతే..
- రెండోది పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన.
- ఈ రెండు అంశాలను ఈ ఏడాది చివరిలోగా తేల్చేసే విధంగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రత్యేకంగా భేటీ అవ్వనున్నాయి.




ఇంట్లో ఎవరైనా చనిపోతే వారి ఆధార్ కార్డును ఇలా చేయాల్సిందే.. లేదంటే ఇబ్బందులే!ఏపీలో సంవత్సరం ముందే ఎన్నికలు?! వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం!దేశంలో ఎప్పటి నుంచో పరిశీలనలో ఉన్న రెండు అంశాలను అమలు చేసే దిశగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కారు సిద్ధమైంది. అందులో ఒకటి జమిలి ఎన్నికలైతే.. రెండోది పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన. ఈ రెండు అంశాలను ఈ ఏడాది చివరిలోగా తేల్చేసే విధంగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రత్యేకంగా భేటీ అవ్వనున్నాయి. అయితే ఈ అంశాలపై ఇప్పటికే ఎంతో ఆలస్యమైందని మోదీ సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసైనా

# 2029లోపే మహిళా రిజర్వేషన్లు..

## మద్దతు కోరుతూ పార్టీలకు ప్రధాని మోదీ లేఖ

- మహిళా రిజర్వేషన్ల అమలుపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి
- 2029 ఎన్నికలలోపే అమలు చేసేందుకు సన్నాహాలు
- మద్దతు కోరుతూ పార్టీల ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- ఈ నెల 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ల ప్రతిపాదన




చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించే "నారీశక్తి వందన్ అధినియం" (మహిళా రిజర్వేషన్ బిల్లు) అమలు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలలోపే మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు వీలుగా, ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన లేఖ రాశారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుపై

## చైనాకు ట్రంప్ 'సీరియస్' వార్నింగ్

- ఇరాన్‌కు ఆయుధాలిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరిక
- సైనిక చర్య, ఆర్థిక ఆంక్షలు తప్పవని స్పష్టం చేసిన అమెరికా
- ఆరోపణలను ఖండించిన చైనా.. ఆయుధాలు పంపలేదని వివరణ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌కు - మిగతా 2 లో

## అమెరికాతో చర్చలు విఫలం



- అగ్రరాజ్యం అహేతుక డిమాండ్లే కారణమన్న ఇరాన్
- పాకిస్థాన్‌లో జరిగిన అమెరికా–ఇరాన్ చర్చలు విఫలం
- అమెరికా అహేతుక డిమాండ్లే కారణమని ఇరాన్ ఆరోపణ
- ఇరాన్‌కు చివరి, ఉత్తమ ఆఫర్ ఇచ్చామన్న అమెరికా ఉపాధ్యక్షుడు

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణాన్ని ముగించే లక్ష్యంతో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, - మిగతా 2

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
మంగళవారం 14 - 04 - 2026

## తెలంగాణలో నేడు ఇంటర్ రిజల్ట్స్.. ఏపీలో ఎప్పుడంటే?

**మొదటిపేజీ తరువాయి** – పూర్తవుతుందని, ఆ తర్వాత రెండు, మూడు రోజుల్లో ఫలితాలు వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఫలితాల విడుదల తేదీపై ఇంటర్ బోర్డు అధికారికంగా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 23 వరకు ఏపీలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఫస్టియర్‌కు సంబంధించి కొన్ని సంస్కరణలు తీసుకురావడంతో పరీక్షల నిర్వహణకు నెల రోజుల సమయం పట్టింది. ఈ కారణంగానే మూల్యాంకనం ఆలస్యమై, ఫలితాల విడుదలలో కొంత జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. మరోవైపు, తెలంగాణలో ఇవాళ ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తున్నారు. అక్కడ పరీక్షలు ముగిసిన నెల రోజుల్లోనే ఫలితాలు ప్రకటిస్తుండటం గమనార్హం.

## ఏప్రిల్ 22 వరకు భగభగే.. తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి** – అవుతున్నారు. శుక్రవారం నాటికే రాష్ట్రంలోని 27 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును దాటడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నల్గొండ జిల్లా ఘనపూర్‌లో అత్యధికంగా 41.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆకాశంలో మేఘాలు కనిపించినా వాతావరణంలో చల్లదనం ఉండదని, వేడిగాలులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. రాజధాని హైదరాబాద్‌లోనూ రానున్న రోజుల్లో 40 నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు చేసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హితవు పలికింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్త అవసరమని సూచించింది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే వడదెబ్బ తగలకుండా తలపాగా, గొడుగు వంటివి వాడాలని, తరచూ నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## చైనాకు ట్రంప్ 'సీరియస్' వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి** – రహస్యంగా ఆయుధాలు సరఫరా చేయడాన్ని వెంటనే ఆపకపోతే, భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "మా శత్రువులకు మీరు ఆయుధాలు ఇస్తే, మేం మిమ్మల్ని వదిలిపెట్టబోం" అని ట్రంప్ ఘాటుగా హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి గుండా చమురు రవాణాను అడ్డుకోవాలన్న ఇరాన్ ప్రయత్నాలకు సహకరించే దేశాలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన సంకేతాలిచ్చారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగించే చైనా కంపెనీలపై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బహిష్కరిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. కాల్పుల విరమణ అమలులో ఉన్న సమయంలో ఇరాన్ కు చైనా సైనిక సహకారం అందించడం తమ బలగాలకు ముప్పుగా పరిణమించనుందని అమెరికా భావిస్తోంది. అయితే, ట్రంప్ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. తమపై నిరాధార నిందలు వేస్తున్నారని పేర్కొంది. ఈమేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. పశ్చిమాసియా సంక్షోభంలో పాల్గొన్న ఏ దేశానికీ తాము ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయలేదని వివరించింది. సెన్సేషనలిజం కోసమే కొన్ని మీడియా సంస్థలు తమపై నిరాధార ఆరోపణలతో కథనాలు ప్రసారం చేస్తున్నాయని విమర్శించింది.


## అమరావతిపై జగన్ హెచ్చరికలు

**మొదటిపేజీ తరువాయి** – 'మావిగన్' వెనుక ఉద్దేశం అదే: ఏబీవీమళ్లీ అధికారంలోకి వస్తే అమరావతిని నాశనం చేస్తానని ఇన్వెస్టర్లను భయపెట్టేందుకే అలా మాట్లాడుతున్నారని విశ్రాంత ఐపీఎస్ అధికారి, సెంటర్ ఫర్ లిబర్టీ కన్వీనర్ ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు. మొదటి నుంచీ జగన్ అమరావతికి వ్యతిరేకమని, రాజధానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్నీ సృష్టించారని ఆయన విమర్శించారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే 'మావిగన్' వంటి వింత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే పత్రికలపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు" అని ఏబీవీ దుయ్యబట్టారు. జగన్ వ్యాఖ్యలకు వైసీపీ నేతలు మద్దతు పలకడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చవుతుందని జగన్ చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఏబీవీ తెలిపారు. ఆ మొత్తం ఎలా ఖర్చవుతుందో వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తన తీరు మార్చుకోకపోతే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## 'వర్క్ ఫ్రం హోం పాలిటిక్స్' టీవీకే చీఫ్ విజయ్ పై డీఎంకే వ్యంగ్యాస్త్రాలు

**మొదటిపేజీ తరువాయి** – బహిరంగ సభలను ఆయన అకస్మాత్తుగా రద్దు చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయంపై అధికార డీఎంకే 'వర్క్ ఫ్రమ్ హోమ్' రాజకీయమంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన కీలకమైన ర్యాలీలు, సభలను విజయ్ రద్దు చేస్తున్నట్టు టీవీకే వర్గాలు తెలిపాయి. అయితే, ఈ నిర్ణయానికి కచ్చితమైన కారణాలను పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ప్రచార వ్యూహంలో మార్పులు చేయడం లేదా భద్రతాపరమైన అంశాలు దీనికి కారణమై ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విజయ్ నిర్ణయంపై అధికార డీఎంకే పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఎన్నికల సమయంలో ప్రజల మధ్య ఉండాల్సింది పోయి, ఇలా సభలు రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించింది. విజయ్ క్షేత్రస్థాయిలో తిరగకుండా 'వర్క్ ఫ్రమ్ హోమ్' పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేసింది. మరోవైపు, అధినేత పర్యటనలు ఆగిపోవడంతో టీవీకే కార్యకర్తలు, అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. అయితే, విజయ్ సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరువవుతారని పార్టీ నాయకులు చెబుతున్నారు. , అన్నాడీఎంకే కూటములకు పోటీగా తమిళనాడులో మూడో ప్రత్యామ్నాయంగా నిలవాలని టీవీకే లక్ష్యంగా పెట్టుకుంది. ఇలాంటి కీలక సమయంలో విజయ్ ప్రచార సభలను రద్దు చేసుకోవడం ఆయన వ్యూహంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.ం

## ఆశా భోంస్లే అస్తమయం... సీఎం చంద్రబాబు స్పందన



**మొదటిపేజీ తరువాయి** – ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆశా భోంస్లే కన్నుమూశారు. ఆమె మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆశా భోంస్లే మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "ప్రముఖ గాయని ఆశా భోంస్లే జీ ఇక లేరన్న వార్త విని నేను తీవ్ర దిగ్భ్రాంతికి, బాధకు గురయ్యాను. భారత సంగీత ప్రపంచంలో ఆమె ఒక దిగ్గజం. ఆమె లాంటి విలక్షణమైన, వైవిధ్యమైన గాయని మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలోనే అత్యధిక పాటలు పాడిన కళాకారిణిగా చరిత్రలో నిలిచిపోయిన ఆమె కీర్తి అజరామరం. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె సంగీత ప్రస్థానం అసాధారణమైనది. ఆమె పాడిన పాటలు ఎన్నో తరాలను ఉర్రూతలూగించాయి, మనందరి జీవితాల్లో భాగమైపోయాయి. ఆమె గాత్రంలోని మాధుర్యం, భావం మరపురానివి. పద్మవిభూషణ్ వంటి అత్యున్నత పురస్కారం ఆమె ప్రతిభకు ఒక చిన్న గుర్తింపు మాత్రమే. భారతదేశ సంగీత వారసత్వంలో ఆమె స్థానం ఎప్పటికీ పదిలంగా ఉంటుంది. ఆమె పాటల రూపంలో మన మధ్యే చిరస్థాయిగా జీవించి ఉంటారు. ఈ విషాద సమయంలో, ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులకు నా తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# 2029లోపే మహిళా రిజర్వేషన్లు..

**మొదటిపేజీ తరువాయి** – చారిత్రక చర్చ జరగనుందని, దీని ఆమోదానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. "ఏప్రిల్ 16 నుంచి నారీశక్తి వందన్ అధినియంపై పార్లమెంట్‌లో చారిత్రక చర్చ జరగనుంది. ఇది మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక గొప్ప అవకాశం. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్న మన సమష్టి నిబద్ధతను చాటుకోవాల్సిన సమయం ఇది" అని మోదీ పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, వారు నిర్ణయాధికారంలో చురుకైన పాత్ర పోషించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. 2023లో పార్టీలకు అతీతంగా ఎంపీలందరూ ఈ బిల్లుకు మద్దతు పలికిన క్షణాలను ప్రధాని గుర్తుచేశారు. దేశ మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి అందరూ ఏకతాటిపై నిలిచిన ఆ సందర్భం చిరస్మరణీయమని అన్నారు. అయితే, రిజర్వేషన్ల అమలు సమయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో, నిపుణులు, రాజకీయ పార్టీలతో విస్తృత చర్చల అనంతరం ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం మహిళా రిజర్వేషన్ల అమలును 2027 జనాభా లెక్కలతో ముడిపెట్టకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా కోటాను అమలు చేయడం సాధ్యమవుతుంది. "దేశవ్యాప్తంగా నారీశక్తి వందన్ అధినియం స్ఫూర్తిని అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలకు కొత్త శక్తినిస్తుంది" అని మోదీ తన లేఖలో వివరించారు. ఇది ఏ ఒక్క పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, మహిళలు, భావి తరాల పట్ల మనందరి బాధ్యత అని ప్రధాని అన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకునే అవకాశం వదులుకోవద్దని, ఈ సవరణకు మద్దతు ఇవ్వడం ద్వారా మన ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కాబట్టి, ప్రతిపక్షాల మద్దతు ఈ బిల్లు ఆమోదానికి అత్యంత కీలకం కానుంది.

# అమెరికాతో చర్చలు విఫలం..

**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్‌ల మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు విఫలమయ్యాయి. ఒప్పందం కుదరకపోవడంతో ఇరు దేశాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నాయి. అమెరికా తన అహేతుకమైన డిమాండ్ల వల్లే చర్చల్లో ప్రతిష్ఠంభన నెలకొందని ఇరాన్ ఆరోపించగా, తమ షరతులను ఇరాన్ అంగీకరించలేదని అమెరికా స్పష్టం చేసింది. ఈ వైఫల్యంపై ఇరాన్ ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఇరాన్ ప్రజల జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు మా ప్రతినిధి బృందం 21 గంటల పాటు నిరంతరాయంగా చర్చలు జరిపింది. మేం ఎన్నో ప్రతిపాదనలు చేసినప్పటికీ, అమెరికా పక్షం నుంచి వచ్చిన అహేతుకమైన డిమాండ్లు చర్చల పురోగతిని అడ్డుకున్నాయి. అందుకే చర్చలు ముగిశాయి" అని ఆ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు అమెరికా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చర్చల అనంతరం మీడియాతో మాట్లాడారు. తాము "చివరి, ఉత్తమ ఆఫర్"తో ఇస్లామాబాద్ నుంచి వెనుదిరుగుతున్నామని తెలిపారు. "ఇరాన్ దానిని అంగీకరిస్తుందో లేదో చూద్దాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అణ్వాయుధాలను నిర్మించకూడదన్న తమ కీలక షరతును ఇరాన్ అంగీకరించలేదని, అందుకే ఒప్పందం కుదరలేదని వాన్స్ వివరించారు. "ఒప్పందం కుదరకపోవడం ఇరుపక్షాలకు చెడ్డ వార్తే. కానీ ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ నష్టం కలిగిస్తుంది. మా రెడ్ లైన్స్ ఏంటో చాలా స్పష్టంగా చెప్పాం" అని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన తొలి ప్రత్యక్ష సమావేశం ఇదే కావడం గమనార్హం. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇదే అత్యున్నత స్థాయి చర్చలుగా నిలిచాయి. అమెరికా బృందంలో ఉపాధ్యక్షుడు వాన్స్‌తో పాటు ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ఇరాన్ బృందానికి పార్లమెంటరీ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖలీబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ నాయకత్వం వహించారు.

# చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి కుట్రలు

**మొదటిపేజీ తరువాయి** – దేవుడు తనను బీఆర్ఎస్ లోకి చేరాలని పంపారని కేసీఆర్ ను ఆలింగనం చేసుకున్నారు. దాదాపు ఐదు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. భేటీ అనంతరం జీవన్ రెడ్డి సీఎం రేవంత్ పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ తిరోగమనంలోకి వెళ్తుందన్నారు. ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా హీట్ పెరిగింది. మరోవైపు ఏప్రిల్ 20న జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ జరగనుందని దీనిలో గులాబీ జెండాను జీవన్ రెడ్డి కప్పుకొనున్నారు. ఈ క్రమంలో మరోసారి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు డైరెక్షన్లో తెలంగాణలో పాలన నడుస్తుందన్నారు. చంద్రబాబు మెప్పు పొందడానికే రేవంత్ రెడ్డి కాళేశ్వరం మీద కుట్రలు చేస్తున్నాడని ఏకిపారేశారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. ఎల్ నినో ప్రభావం పడితే, కరువు వస్తే, మేడిగడ్డ లేని లోటు ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అప్పుడు రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి స్పీకర్ కు తన రాజీనామాను పంకుండా... చంద్రబాబుకు పంపారన్న విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని బట్టి చంద్రబాబు అంటే ఆయనకు ఉన్న విధేయత ఏంటో అర్థమౌతుందన్నారు. ఒకవైపు రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా, రాజ్యంగంను పట్టుకుని తిరుగుతుంటే మరోవైపు తెలంగాణలో ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా నడుతుచుకుంటుదని తీవ్రస్థాయిలో సీఎం రేవంత్ తీరును ఎండగట్టారు. అంతే కాకుండా రాజకీయాల కోసం రాష్ట్ర రైతాంగాన్ని బలిచేయొద్దన్నారు. వెంటనే కాళేశ్వరం, మేడిగడ్డలపై చర్యలు తీసుకొవాలని లేకుంటే ప్రజలే కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్తారన్నారు.

# ఏపీలో సంవత్సరం ముందే ఎన్నికలు?!

**మొదటిపేజీ తరువాయి** – వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం! సరే ఈ అంశాలపై చర్చించాలని ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే విషయమై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఇరకాటంలో పడినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై ఇటీవలే ఏఐసీసీ ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పార్టీ అధిష్టానం చర్చ జరిపింది. అయితే జమిలి ఎన్నికలపై భిన్న స్వరాలు వినిపించినా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనను గుడ్డిగా సమర్థించలేమని వారు తీర్మానించుకున్నట్లు సమాచారం. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. అయితే ఆలోగా జనాభా లెక్కింపును కూడా పూర్తి చేయాలా లేదా.. గతంలో మాదిరిగా నిష్పత్తి శాతంతో నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలనే అంశాలపై ప్రతిపాదనలు అందుతున్నాయి. అయితే జనాభాతో సంబంధం లేకుండా అధికార బీజేపీ తమకు అనుకూల రాష్ట్రాల్లో నియోజకవర్గాలను పెంచుకొని.. రాజకీయ లబ్ధికి తెరలేపిందని కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. దీని ద్వారా ఉత్తరాదిన భారతీయ జనతా పార్టీ బలం పెంచుకుంటే రాబోయే ఏళ్లలో అధికారం వారికి లభిస్తుందని కాంగ్రెస్ సీనియర్లు మండిపడుతున్నారు. అయితే జమిలి ఎన్నికలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన వెనుక బీజేపీ రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ అగ్రనాయకులు అంటున్నారు. ఒకవేళ జమిలి ఎన్నికల నిర్వహణపై ఈ ఏడాది చివర్లో స్పష్టత వస్తే.. తెలంగాణ రాష్ట్రంలో సరైన సమయానికి ఎన్నికలు జరుగుతాయి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఏడాది ముందే ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారం చేపడతుందని.. ఇటీవలే ఇండియా టుడే సర్వే వెల్లడించింది. జమిలి ఎన్నికలు జరిగితే మరోసారి వైసీపీకి పరాభవం తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## నామరూపాల్లేకుండా.. లెబనాన్‌లో గ్రామాలకు గ్రామాల్నే తుడిచిపెట్టేస్తున్న ఇజ్రాయెల్



రిమోట్ కంట్రోల్డ్ పేలుళ్లతో ఇండ్లు ధ్వంసం చేస్తున్న ఐడీఎఫ్

జెరూసలేం : సీజ్‌ఫైర్ తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య దాడులు ఆగినా.. ఇజ్రాయెల్ మాత్రం లెబనాన్‌ను వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లోని మొత్తం గ్రామాలను ఒక క్రమ పద్ధతిలో నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేస్తున్నది. బాంబులు, పేలుళ్లతో అక్కడున్న ఇండ్లు, భవనాలను కూల్చివేస్తున్నది. దీనిపై 'గార్డియన్' కథనం ప్రకారం, ఇండ్లకు పేలుడు పదార్థాలను అమర్చి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చేస్తున్నది. తైబె, నఖౌరా, డేర్‌సెర్యాన్ సరిహద్దు గ్రామాల్లో సామూహిక పేలుళ్లు జరుపుతున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం మూడు వీడియోలను విడుదల చేసింది. దక్షిణ లెబనాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ విధ్వంసం కొనసాగుతున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దక్షిణ లెబనాన్‌పై శనివారం నాటి దాడుల్లో 18 మంది చనిపోయారు. లెబనాన్‌తో శాంతి చర్చలు, ఒప్పందం హెజ్బొల్లాకు వర్తించదని నెతన్యాహు చెబుతున్నారు.

అవన్నీ హెజ్బొల్లా స్థావరాలు


హెజ్బొల్లా మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులు నిర్మించిన టన్నెల్స్, మిలిటరీ స్థావరాల్ని మాత్రమే టార్గెట్ చేశామని, వీటిని పౌర ఆవాసాల్లో ఏర్పాటు చేసుకున్నందున ఇండ్లను పేల్చేస్తున్నామని ఇజ్రాయెల్ మిలిటరీ చెబుతున్నది. దక్షిణ లెబనాన్‌లోని పెద్ద పెద్ద ప్రాంతాలను ఆక్రమించుకొని, లిటాని నది వరకు ఆ ప్రాంతమంతటా విస్తరించి ఉండేట్టు ఒక 'భద్రతా మండలాన్ని' ఏర్పాటుచేస్తామని ఇజ్రాయెల్ చెబుతున్నది. ఆక్రమించుకున్న గ్రామాల్లోకి తిరిగి వచ్చేందుకు స్థానికులను అనుమతించబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

గాజాలో మాదిరిగానే : ఇజ్రాయెల్ మంత్రి

గాజాలో చేసినట్టుగా.. దక్షిణ లెబనాన్ గ్రామాలన్నింటినీ సర్వనాశనం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణమంత్రి కట్జ్ అంతక్రితమే ప్రకటించారు. పాలస్తీనాలోని రఫా, బీట్ హనౌన్‌లలో అనుసరించిన పద్ధతినే అనుసరిస్తామని చెప్పారు.

# మేం అధికారంలోకి వస్తే ఏఐ ఆధారిత పాలన అందిస్తాం : టీవీకే చీఫ్ విజయ్

తమిళగ వెట్రి కళగం (౧ఎఖ) పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ (ఊూషీశీతీ ఎఱయిఖఎ) డీఎంకే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ ళ్ఖశ్రీఱఅ) పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కన్యాకుమారి జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే పాలనా నమూనాను ప్రజల ముందుంచారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఊూ×) ఆధారిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. మహాధనపురంలో జరిగిన సభలో విజయ్ ప్రసంగిస్తూ.. ప్రజలు తమకు హక్కుగా రావాల్సిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని, లంచాలు ఇవ్వాల్సిన అవసరం అంతకన్నా లేదని అన్నారు. ప్రభుత్వ పథకాలే నేరుగా మీ ఇంటి తలుపు తడతాయని స్పష్టంచేశారు. దీనికోసం తమిళనాడులోని ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ప్రయారిటీ కార్డ్' జారీ చేస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ సమగ్ర సమాచారం ఉంటుందని, తద్వారా పుట్టినప్పటి నుంచి అన్ని సంక్షేమ ఫలాలు సజావుగా అందుతాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి తీవ్రస్థాయిలో ఉందని, కింది స్థాయి అధికారుల నుంచి మంత్రుల వరకు లంచాలు వెళ్తున్నాయని విజయ్ అన్నారు. తాను చెప్పేవి కట్టుకథలు కావని, సాంకేతికతతో శాస్త్రీయంగా అమలు చేయగల ప్రణాళికలని స్టాలిన్‌ను ఉద్దేశించి అన్నారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 'తమిళనాడు ప్రభుత్వ సేవా పథకం' అమలు చేస్తామని ప్రకటించారు.



ప్రభుత్వ సేవలన్నింటినీ ఒకేచోట అందించేందుకు 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్' అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకొస్తామన్నారు. పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామని, 10 లక్షల మంది మద్దతిచ్చిన ప్రజా వినతులను అసెంబ్లీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అప్పు రూ.10.05 లక్షల కోట్లు దాటిందని ఆందోళన వ్యక్తం చేసిన విజయ్, పన్నులు పెంచకుండానే ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. టీవీకే ప్రభుత్వం వస్తే తమిళనాడును దేశానికే డిజిటల్ రాజధానిగా మార్చి, ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

## రాఘవేంద్ర కాలనీ లో నూతన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 13:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి రాఘవేంద్ర కాలనీ లో ఎం.పి లాడ్స్ ఫండ్స్ కాలనీ సభ్యుల సహకారంతో నూతనంగా నిర్మించిన కాలనీ కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కమిటీ హాల్ ని ప్రారంభించిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నారాయణ,వెంకటేశ్వర రెడ్డి,మల్లారెడ్డి,ఉమాపతి,మల్లేష్ గౌడ్,కోటేశ్వరరావు,సతీష్,బాలరాజు,నర్సింహా రెడ్డి,సతీష్ చక్రవర్తి,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శ్రీనివాస్ ముదిరాజ్,నందు గౌడ్,సందీప్ గౌడ్,మహేష్,శ్రవణ్,వర్మ,శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన వాణి నగర్ అసోసియేషన్ సభ్యులు



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని ఈరోజు వారి నివాసం (షాపూర్ నగర్ లో) గణేష్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ నూతన అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుకుమార్ ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ నూతన అధ్యక్షుడు సుకుమార్ ను, అభినందించి శాలువాతో సత్కరించారు వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నూతన అధ్యక్షుడు కార్యవర్గ సభ్యుల కృషి చేయాలని కోరారు కాలనీలో ఎలాంటి మౌలిక వసతులు ప్రభుత్వం తరఫున కావాలన్నా తనను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుకుమార్ రవీందర్ గౌడ్, సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకట్ రాజ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ) జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ, కాంగ్రెస్

14/4/2026 మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ) జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ, కాంగ్రెస్ పార్టీ టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ షెడ్యూల్

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13**

) ఉదయం 8:00 గంటలకు.
కార్యక్రమం:- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ) జయంతి
స్థలం: సఫ్దర్ నగర్.(లక్ష్మణ్ గౌడ్).
2) ఉదయం 9:00 గంటలకు.
కార్యక్రమం:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం: కెపిహెచ్బి.జ/శీ (సతీష్ రెడ్డి).
3) ఉదయం 9:30 గంటలకు.
కార్యక్రమం:-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం:-మూసాపేట్ �α చిత్తరామ టెంపుల్ శీజూజూశీయవ్.జ/శీ తూము సంతోష్, సప్పిడి భాస్కర్.
4) ఉదయం 10:00 గంటలకు.
కార్యక్రమం:- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం:-వై జంక్షన్. జ/శీ ప్రభాకర్.
5) ఉదయం 10:30 గంటలకు.
కార్యక్రమం:-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ .(భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం: దయార్గూడ.జ/శీ పాండు.
6) ఉదయం 11:00 గంటలకు.
కార్యక్రమం:-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం:-బాలనగర్. జ/శీ శంకర్ ఆర్ సి.
7) ఉదయం 11:30 గంటలకు.
కార్యక్రమం:-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీంరావు రాంజీ ) జయంతి.
స్థలం:-ఫతేనగర్. జ/శీ మధు α రాము αఅరుణ్.

## మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించాలని మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో త్రాగునీటి వసతిని కల్పించాలని కోరిన రంగారెడ్డి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం




**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 13:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘము, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కి వివిధ అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. శంషాబాద్ మండలానికి ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అనగా మహిళలు పనిచేసే చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని కార్యాలయాలలో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు మరియు సుమారు 500 ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.వో వాటర్ ప్యూరిఫైయర్స్ ఏర్పాటు కొరకు వినతి పత్రం సమర్పించడం జరిగినది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మరుగుదొడ్ల నిర్వహణ చేపడతామని ఎంపీ హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపి సూచనలతో వెటర్నరీ క్లినిక్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలు, (అఅటఖీుర్‌తీబఓ్‌బతీవ) త్రాగునీరు వంటి సౌకర్యాలు చేపడతామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు సూరజ్ కుమార్ పట్నాయక్, చీఫ్ జనరల్ మేనేజర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి కైలాష్ కాంత్ తెలిపారు. తదుపరి జిల్లా గెజిటెడ్ అధికారుల రంగారెడ్డి డైరీని ఎంపీ కి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె రామారావు, శ్రీనివాస్ కుమార్ నోరి శాంతి శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ ఉమెన్స్ వింగ్ ట్రెజరర్ జి.శాంతి, జిల్లా సంక్షేమ అధికారి పి.శ్రీలత, వికలాంగుల పునరావాస కేంద్ర ప్రతినిధి రమేష్ బిక్షపమ్మ, జ్ఞానేశ్వరి,సుగుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!

బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## రచయిత డా. పెరుక రాజుకు వేటూరి సాహితీ పురస్కారం



**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 13:** ప్రముఖ జాతీయ కవి, గేయకవి, రచయిత, అనువాదకుడు డా. పెరుక రాజు కి సాహిత్య రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మక "వేటూరి సుందర రామమూర్తి సాహితీ పురస్కారం--2026" లభించింది. సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా ఆయన చూపుతున్న అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ఈ గౌరవం వరించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. సరోజనమ్మ, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, తెలంగాణ శాసన మండలి ఉపాధ్యక్షుడు బి. ప్రకాశ్, ప్రముఖ నటుడు జబర్దస్త్ చిట్టిబాబు, చిత్ర దర్శకుడు-నిర్మాత జి. విజయ్ కుమార్ తదితర సాహితీ, విద్యా రంగ ప్రముఖులు పాల్గొన్నారు. యువత, విద్యార్థులు, సాహిత్యాభిమానులు, పలు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకను "అభిలాష సహాయ హస్తాల సంస్థ" నిర్వహించింది. తెలంగాణ ముద్దుబిడ్డగా నిలిచిన డా. పెరుక రాజు ప్రస్తుతం భారత ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా, గేయకవిగా, రచయితగా, అనువాదకుడిగా ఆయన అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు. వివిధ భారతీయ భాషలను సమన్వయంతో కూడిన "సాగు" అనే పదమూడవ సంపుటి త్వరలో విడుదల కానుంది. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డా. రాజు ముందంజలో ఉన్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. "ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అన్నది ఆయన జీవన సిద్ధాంతం. ఈ ఏడాదిలోనే డా. పెరుక రాజు ఆరు ప్రతిష్ఠాత్మక సాహితీ పురస్కారాలు అందుకున్నారు. స్వర్ణ కంకణం, నంది అవార్డు, జాతీయ ఉత్తమ కవితా పురస్కారం వంటి గౌరవాలతో పాటు అనేక గుర్తింపులు పొందుతూ జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా ఎదిగారు. ఆంగ్ల పత్రికల్లో ఆయన రోజువారీ కాలమ్స్ రాస్తూ సాహిత్య చింతనను విస్తరిస్తున్నారు. డా. రాజు కి లభించిన ఈ గౌరవం ఆయన సాహిత్య ప్రతిభకే కాకుండా, జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. కార్యక్రమంలో ఆయన చేసిన సుదీర్ఘ సాహిత్య ప్రసంగం హాజరైన వారిని ఆలోచింపజేసింది. అలాగే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయమాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..





ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

### గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

### చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

### హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..

### ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

### లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 14 - 04 - 2026

# రణబలి.. గెటప్పులతోనే మెంటలెక్కిస్తున్నారు!




రణబలి చిత్రం కోసం విజయ్ దేవరకొండ మేకోవర్ నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. అతడు కోరమీసం తెల్ల పంచెకట్టుతో ప్రత్యేకంగా కనిపిస్తున్నాడు. అదే సమయంలో రష్మిక మందన్న చీరకట్టులో ఎంతో సాంప్రదాయ బద్ధంగా కనిపిస్తోంది. అసలు ఆ ఇద్దరి పాత్రలు సంగతేంటో కానీ...! రణబలిగా విజయ్.. జయమ్మగా రష్మిక.. రెండు పాత్రలు క్యూరియాసిటీని పెంచుతున్నాయి... విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న తాజా చిత్రం -రణబలి- ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో పీరియడ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ మేకోవర్ నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. కోరమీసం, తెల్లటి పంచెకట్టుతో విజయ్ ఒక పవర్‌ఫుల్ భూస్వామి లేదా ఒక తెగకు నాయకుడిలా అత్యంత గంభీరంగా కనిపిస్తుండగా.. రష్మిక మందన్న జయమ్మగా చీరకట్టులో ఎంతో సాంప్రదాయబద్ధంగా కట్టుబొట్టుతో ఆకట్టుకుంటోంది. వీరిద్దరి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ , సంఘర్షణ థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందనడంలో సందేహం లేదు. పెళ్లి తర్వాత విజయ్, రష్మిక మళ్ళీ మేకప్ వేసుకుని -రణబలి- సెట్స్‌లో అడుగు పెట్టడం విశేషం. ఈ సందర్భంగా చిత్ర బృందం వారికి ఘనస్వాగతం పలుకుతూ కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని షేర్ చేసింది. కేవలం గెటప్పులతోనే కాకుండా... విజయ్ ఈ పాత్ర కోసం పడుతున్న శ్రమ కూడా అసాధారణంగా ఉంది. పాత రాయలసీమ మాండలికాన్ని నేర్చుకోవడంతో పాటు.. దాదాపు ఆరు నెలల పాటు గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ సినిమాలో గుర్రం కూడా ఒక కీలక పాత్ర పోషిస్తుందని, దాని కోసం మహారాష్ట్ర నుండి ప్రత్యేక గుర్రాలను తీసుకొచ్చి శిక్షణ ఇచ్చామని దర్శకుడు వెల్లడించడం సినిమాపై ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతోంది. దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ ఈ కథను వాస్తవ సంఘటనలు.. లోతైన పరిశోధన ఆధారంగా రూపొందించారు. హాలీవుడ్ స్థాయి విలనీని ఇండియన్ స్క్రీన్‌పై చూపించేందుకు దర్శకుడు ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వోస్లూ కూడా ఈ కథలోని ఎమోషన్స్‌కు కనెక్ట్ అయ్యి.. తన పాత్ర కోసం ప్రత్యేకంగా బ్రిటీష్ యాసను నేర్చుకోవడం సినిమాకు మరింత సహజత్వాన్ని ఇస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ - టి-సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం అత్యున్నత సాంకేతిక విలువల తో రూపొందుతోంది. ప్రస్తుత ప్రేక్షకులు రొటీన్ ప్రేమకథల కంటే చారిత్రక, పౌరాణిక కాన్సెప్టులు.. లార్జర్ దాన్ లైఫ్ కథలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆ అభిరుచులకు అనుగుణంగానే -రణబలి-ని ఒక పాన్-ఇండియా విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. పాశ్చాత్య దేశాల గుర్తింపు కోసం కాకుండా.. మన మూలాలను వెతుక్కుంటూ సాగే ఈ ప్రయాణం ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని మిగిలిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. పెళ్లి తర్వాత సెట్స్ పైకి వచ్చిన కొత్త జంట కోసం మైత్రి అధినేతలు దగ్గరుండి మరీ కేక్ కటింగ్ కార్యక్రమం జరిపించారు. ఈవెంట్లో రణబలి నటీనటుల లుక్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. 11 సెప్టెంబర్ 2026న విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎటువంటి రికార్డులు సృష్టిస్తుందో వేచి చూడాలి.



# తారక్ 'డ్రాగన్'.. టోవినో ప్లేస్ లో ఎవరు?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఇంటర్నేషనల్ రేంజ్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఆ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఆ చిత్రానికి సంబంధించిన తాజా అప్డేట్ ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్ర కోసం మలయాళ నటుడు టోవినో థామస్ పేరు గతంలో వినిపించింది. కానీ తాజాగా ఆయన ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు రీసెంట్ గా స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఆ నిర్ణయం



తీసుకోవడానికి పర్సనల్ తోపాటు ప్రొఫెషనల్ రీజన్స్ ఉన్నాయని తెలిపారు. టోవినో తప్పుకోవడంతో ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం మరో స్టార్ ను రంగంలోకి దించేందుకు మూవీ టీమ్ ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ముఖ్యంగా ఒక ప్రముఖ బాలీవుడ్ నటుడితో చర్చలు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఆ నటుడు ఎవరు అన్నదానిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. త్వరలో ప్రకటించనున్నారని సమాచారం. విలన్ రోల్ మార్పుతో డ్రాగన్ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పటికే భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఆ చిత్రం, తాజా పరిణామాలతో మరింత హైప్ సొంతం చేసుకుంటోంది. ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, ఎన్టీఆర్ పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. అయితే దేవర వంటి భారీ విజయానంతరం ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, సలార్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం డ్రాగన్ పై ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రశాంత్ నీల్ తన హీరోలను ఎలివేట్ చేసే స్టైల్ కు అభిమానులు ఫిదా అవుతుంటారు. ఈ నేపథ్యంలో తారక్ ను సినిమాలో ఎలా చూపిస్తారో అన్న ఆసక్తి అందరిలోనూ కనిపిస్తోంది. ఇక చిత్రంలో ఎన్టీఆర్ సరసన కన్నడ నటి రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తోంది. కీలక పాత్రలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కనిపించనున్నారు. సంగీత బాధ్యతలు రవి బస్రూర్ నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ సినిమా నుంచి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఫస్ట్ లుక్ టీజర్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మొత్తానికి, తారక్- నీల్ కాంబోలో వస్తున్న ప్రాజెక్ట్ పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. కొత్త అప్డేట్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పుడు విలన్ గా ఎవరిని ఎంపిక చేశారన్నది తెలియాలంటే వేచి చూడాలి.

# అర్ధరాత్రి 2 గంటలకు ఫోన్ చేశాడు కాయాదు లోహర్

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన తాజా చిత్రం 'పళ్ళి చట్టంబి' ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదలై మంచి టాక్ సంపాదించుకుంది. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో కాయాదు లోహర్ కథానాయికగా నటించింది. అయితే ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ కోసం తనను సంప్రదించిన తీరు, ఆ పాటపై తనకున్న ఇష్టాన్ని కాయాదు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టింది. అసలు ఆ పాట వెనుక ఉన్న కథేంటో ఇప్పుడు చూద్దాం.. అర్ధరాత్రి వచ్చిన ఆ కాల్!: సాధారణంగా సినిమాల్లో అవకాశాలు ఆఫీసుల్లో చర్చల ద్వారా వస్తాయి. కానీ కాయాదు లోహర్‌కు మాత్రం ఈ సినిమాలో ఒక బ్యూటిఫుల్ సాంగ్ కోసం అర్ధరాత్రి పిలుపు వచ్చిందట. దీని గురించి ఆమె చెబుతూ.. "ఒకరోజు రాత్రి సరిగ్గా 2 గంటల సమయంలో నాకు సాయి నుంచి కాల్ వచ్చింది. కాయాదు, మన దగ్గర ఒక అద్భుతమైన సాంగ్ ఉంది, నువ్వు అందులో ఉంటే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఈ పాట ఖచ్చితంగా సెన్సేషన్ అవుతుంది, దీనికి నువ్వే కరెక్ట్ అని ఆయన చెప్పారు" అని వివరించింది. ఆ సమయంలో ఆ మాట వినగానే ఆమెకు చాలా ఆశ్చర్యంగా అనిపించిందట. పాట విన్న వెంటనే మనసు పారేసుకున్నా!: కేవలం ఫోన్ కాల్‌తోనే కాకుండా, ఆ పాటను విన్న తర్వాత కాయాదు ఏమాత్రం ఆలోచించకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. "ఆ పాట విన్న వెంటనే నాకు బాగా నచ్చేసింది. అందులోని ట్యూన్, మేకింగ్ స్టైల్ చాలా బాగున్నాయి. వెంటనే ఆ పాటలో భాగం కావాలని నిర్ణయించుకున్నాను" అని ఆమె తెలిపింది. ఇక జేక్స్ బిజోయ్ అందించిన సంగీతం ఈ సినిమాకు మెయిన్ పిల్లర్‌గా నిలిచింది. టీజర్, ట్రైలర్‌లోనే ఆ మ్యూజిక్ పవర్ ఏంటో అర్థమైంది, ఇప్పుడు థియేటర్లలో ఆ సాంగ్ ప్రేక్షకులను ఓ రేంజ్‌లో ఊపేస్తోంది. 1950ల నాటి కేరళ నేపథ్యం: డైరెక్టర్ డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. 1950, 60ల కాలంలో కేరళలోని కొండ ప్రాంతాల్లో నివసించే వలస ప్రజల కష్టాలను, వారి సామాజిక పరిస్థితులను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. చట్టంతో పని లేకుండా తన లోకంలో తాను బతికే హీరో జీవితంలోకి పాత శత్రువులు రావడం, వారి నుంచి తన వారిని కాపాడుకునే క్రమంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు రోమాంచితమైన అనుభూతిని ఇస్తున్నాయి. టొవినో థామస్ తన నటనతో మరోసారి అదరగొట్టేయగా, కాయదు తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. థియేటర్లలో రచ్చ చేస్తున్న 'పళ్ళి చట్టంబి': మొత్తానికి 'పళ్ళి చట్టంబి' మలయాళంతో పాటు ఇతర భాషల్లోనూ మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. కాయాదు లోహర్ చెప్పిన ఆ స్పెషల్ సాంగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పీరియడ్ డ్రామాలను ఇష్టపడే వారికి, అలాగే యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారికి ఈ సినిమా ఒక పక్కా విందు అని చెప్పవచ్చు. ఇక టొవినో థామస్ మరోసారి తన సత్తా ఏంటో బాక్సాఫీస్ వద్ద నిరూపించుకున్నారు. మీరు గనుక ఒక ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌ను చూడాలనుకుంటే, 'పళ్ళి చట్టంబి'ని అస్సలు మిస్ అవ్వకండి! ఈ సినిమా మరిన్ని వసూళ్లను రాబట్టాలని మనమూ కోరుకుందాం.

# పాపం హరీష్.. యాంకర్ మాటలకు డైరెక్టర్ షాక్.. కట్ చేస్తే!



టాలెంటెడ్ నటుడు తిరువీర్ టైటిల్ రోల్ పోషిస్తున్న 'పాపం ప్రతాప్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు హరీష్ శంకర్, హీరో అల్లరి నరేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అయితే ఈ వేదికపై యాంకర్ స్రవంతి చేసిన ఒక చిన్న కామెంట్ హరీష్ శంకర్‌ను కాసేపు ఆలోచనలో పడేయగా, అల్లరి నరేష్ తనదైన శైలిలో నవ్వులు పూయించారు. సినిమా టైటిల్‌ను బేస్ చేసుకుని స్టేజ్‌పై జరిగిన ఈ సరదా సంభాషణలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పాపం హరీష్'.. యాంకర్ కామెంట్స్ పై దర్శకుడి ఫీలింగ్: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టేజ్‌పైకి హరీష్ శంకర్ రాగానే యాంకర్ స్రవంతి "పాపం హరీష్ శంకర్ గారు" అంటూ సంబోధించారు. దీనిపై హరీష్ శంకర్ తన ప్రసంగంలో ఆసక్తికరంగా స్పందించారు. "నేను రాగానే ఆమె పాపం అనగానే.. ఇటీవల విడుదలైన 'ఉస్తాద్ భగత్ సింగ్' ఆశించిన స్థాయిలో ఆడలేదనే ఉద్దేశంతో నన్ను అలా అన్నారేమోనని ఒక క్షణం ఫీలయ్యాను" అంటూ మనసులో మాట బయటపెట్టారు. కానీ, ఈ సినిమా టైటిల్ 'పాపం ప్రతాప్' కావడంతో ప్రతి గెస్ట్‌ని అలాగే పిలుస్తున్నారని తెలిసి ఊపిరి పీల్చుకున్నానని నవ్వుతూ క్లారిటీ ఇచ్చారు. సమోసా తింటావా శిరీష.. నవ్వులు పూయించిన అల్లరి నరేష్: మరో అతిథిగా వచ్చిన అల్లరి నరేష్ తన స్పీచ్‌తో ఈవెంట్‌లో జోష్ నింపారు. "నాకంటే తిరువీర్‌కు మా ఆవిడ పెద్ద ఫ్యాన్" అంటూ అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా, తిరువీర్ గత చిత్రంలోని పాపులర్ డైలాగ్ "సమోసా తింటావా శిరీష"ను వేదికపై చెప్పి అందరినీ ఉత్సాహపరిచారు. ఇక తిరువీర్ నటనను అభినందిస్తూ, ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. నరేష్ చేసిన ఈ సరదా వ్యాఖ్యలు అక్కడున్న వారందరినీ కడుపుబ్బ నవ్వించాయి. తిరువీర్ మార్క్ ఎంటర్‌టైనర్.. 'పాపం ప్రతాప్' విశేషాలు: ఈటీవీ విన్, కృషి ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ఎస్పీ దుర్గా నరేష్ దర్శకత్వం వహించారు. పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ నటి రాశి, అజయ్ ఘోష్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఇదొక క్లీన్ కామెడీ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతోంది. తిరువీర్ తన సహజ సిద్ధమైన నటనతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 17న సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. సందడిగా ట్రైలర్ లాంచ్: మొత్తానికి 'పాపం ప్రతాప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సినిమాలపై అంచనాలను పెంచేసింది. హరీష్ శంకర్ రియాక్షన్, అల్లరి నరేష్ కామెడీ టైమింగ్ ఈ ప్రోగ్రామ్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. వెండితెరపై ప్రతాప్ పడే పాట్లు ఏ రేంజ్‌లో నవ్విస్తాయో చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్ తిరువీర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవాలని ఆశిద్దాం. ఏప్రిల్ 17న థియేటర్లలో ప్రతాప్ గోల మొదలవ్వబోతోంది, సిద్ధంగా ఉండండి!

# సారా అర్జున్ హారోస్కోప్ ఏం చెబుతోంది?



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన సెన్సేషనల్ మూవీ -ధురంధర్ 2- ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన పార్ట్ 1కి మించి బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని సృష్టిస్తూ సరికొత్త రికార్డుల దిశగా పయనిస్తోంది. ఫస్ట్ పార్ట్ రూ.1350 కోట్లు రాబడితే విడుదలైన అతి తక్కువ రోజుల్లోనే -ధురంధర్ 2- రూ.1658 కోట్లకు పైగా రాబట్టి సరికొత్త రికార్డును సృష్టించింది. పెయిడ్ ప్రీమియర్స్‌తో రికార్డుల మోతకు తెరలేపిన -ధురంధర్ 2- వరుసగా రికార్డుల్ని తన ఖాతాలో వేసుకుంటూ వెళుతోంది. -గల్లీ బాయ్- తరువాత వరుస ఫ్లాపుల్ని, డిజాస్టర్లని ఎదుర్కొన్న రణ్ వీర్ సింగ్ ఒక్కసారిగా -ధురంధర్- సీరీస్‌తో టాక్ ఆఫ్ ది ఇండియాగా మారిపోయాడు. అంతే కాకుండా స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమాలకు ఈ సినిమా రోల్ మోడల్‌గా మారడంతో ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ పరిస్థితి ఏంటే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. దేశంలోని ప్రముఖులు అంతా ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తూ బెంచ్ మార్క్‌ని సెట్ చేశారని రణ్‌వీర్ సింగ్, దర్శకుడు ఆదిత్యధర్‌లని పొగడ్తలతో ముంచేస్తున్నారు. ప్రస్తుతం రికార్డు స్థాయి వసూళ్లతో వరుస రికార్డుల్ని తిరగరాస్తున్న -ధురంధర్ 2- రానున్న రోజుల్లో అన్ బ్రేకబుల్ రికార్డ్స్‌ని కూడా బ్రేక్ చేసి సంచలనం సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్‌లోకి వచ్చేసిన తార సారా అర్జున్. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన సారాకు హీరోయిన్‌గా -ధురంధర్- ఫస్ట్ మూవీ. తొలి సినిమాతోనే వేల కోట్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్‌గా సారా అర్జున్ సరికొత్త రికార్డుని సొంతం చేసుకుందని బాలీవుడ్, టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఈ సందర్భంగా నెట్టింట సారా అర్జున్‌కు సంబంధించిన హోరోస్కోప్ అంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. సారా బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్ కాబోతోందంటూ ప్రచారం చేస్తున్నారు. -బాద్రపంచ్ మహాపురుష్ యోగ, అనఫా యోగ, నల యోగ, ధన్ యోగ, పరాశరీ రాజ్ యోగ, బుధ్ ఆదిత్యమోగ, వేశియోగ..ఇవన్నీ సారా అర్జున్ జాతకంలో కలిసి ఉన్నాయని, ఇలా ఉండటం రేర్ అని, ఆ కారణం వల్లే సారాకు రాజయోగం పడుతోందని, రానున్న రోజుల్లో తను బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్‌గా నేమ్‌ని, ఫేమ్‌ని, పాపులారిటీని సొంతం చేసుకుంటుందని అంటున్నారు. ఈ ప్రచారం ఏమోగానీ ఫస్ట్ మూవీతోనే వేల కోట్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్‌గా రికార్డు సాధించిన సారా బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్ గా మారడం మాత్రం పక్కా.

# 120 కోట్ల ఖరీదైన భారీ ఇంట్లోకి స్టార్ కపుల్ గృహప్రవేశం



బాలీవుడ్ స్టార్ కపుల్ రణవీర్ సింగ్ - దీపికా పదుకొనే ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన బాంద్రా బ్యాండ్‌స్టాండ్‌లో తమ కలల నివాసాన్ని సిద్ధం చేసుకున్నారు. సుమారు రూ. 119 కోట్ల భారీ వ్యయంతో కొనుగోలు చేసిన ఈ విలాసవంతమైన మాన్షన్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అరేబియా సముద్ర తీరాన.. ప్రకృతి అందాల మధ్య కొలువుదీరిన ఈ భవనం కేవలం నివాసం మాత్రమే కాదు.. ఈ జంట సామాజిక హోదాకు వారి అభిరుచికి ఒక గొప్ప నిదర్శనంగా నిలుస్తోంది. ఈ నివాసంలోని అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఇది బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నివాసమైన -మన్నత్- కు అతి సమీపంలో ఉండటం. బాంద్రాలోని -సాగర్ రేష్మ్- అపార్ట్‌మెంట్‌లో 16, 17, 18 , 19వ అంతస్తులలో ఇది విస్తరించి ఉంది. ఇది ఒక -క్వాడ్రప్లెక్స్- నివాసం.. అంటే నాలుగు అంతస్తులు ఒకే ఇంటి భాగంగా ఉంటాయి. సుమారు 11,266 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా కలిగిన ఈ ఇల్లు ముంబై రియల్ ఎస్టేట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన డీల్స్ లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ భవనం నుండి అరేబియా సముద్రం అద్భుతమైన దృశ్యాలు కనిపిస్తాయి. దీనికి అదనంగా 1300 చదరపు అడుగుల ప్రత్యేకమైన టెర్రస్ ఏరియా కూడా ఉంది. ఇది ఈ జంట ప్రైవేట్ వేడుకలకు ప్రశాంతమైన సాయంత్రాలకు వేదిక కానుంది. ఇక ముంబై వంటి నగరంలో వాహనాల పార్కింగ్ అనేది ఒక పెద్ద సవాలు.. కానీ ఈ నివాసానికి ఏకంగా 19 పార్కింగ్ స్లాట్లను కేటాయించడం చూస్తుంటే, ఈ ప్రాజెక్ట్ ఎంతటి పక్కా ప్రణాళికతో నిర్మితమైందో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొనుగోలు ధర మాత్రమే కాకుండా, ఈ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సుమారు రూ. 7.13 కోట్ల స్టాంప్ డ్యూటీని చెల్లించినట్లు తెలుస్తోంది. రణవీర్ తండ్రి జగ్జీత్ సుందర్‌సింగ్ భవ్నానీకి చెందిన సంస్థ ద్వారా ఈ లావాదేవీలు జరిగాయి. ఇంటి లోపలి డిజైన్... ఇంటీరియర్ పనులను రణవీర్-దీపికా జంట తమ సొంత అభిరుచులకు అనుగుణంగా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆధునికతతో పాటు సౌకర్యాలకు ఈ నివాసం కేరాఫ్ అడ్రస్‌గా నిలవనుంది. త్వరలోనే ఈ జంట తమ కొత్త గృహంలోకి మారేందుకు సిద్ధమవుతోంది. సముద్రపు అలల హోరు, స్టార్ సెలబ్రిటీల పొరుగు, మరియు అత్యాధునిక సౌకర్యాల నడుమ ఈ నివాసం బాలీవుడ్ లో ఒక ఐకానిక్ హోమ్ గా మారడం ఖాయం. ఇప్పటికే తమ నటనతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకున్న ఈ జంట, ఇప్పుడు తమ వ్యక్తిగత జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు ఈ కలల సౌధాన్ని ముస్తాబు చేసుకుంటున్నారు. దురంధర్ 2 గ్రాండ్ సక్సెస్ నేపథ్యంలో రణ్ వీర్ కి ఈ లాంచింగ్ కూడా ఒక గొప్ప విజయంగా పరిగణించాలి.